# యెహోషువ 4వ అధ్యాయము

## యొర్దాను నుండి రాళ్లను తీసి జ్ఞాపకార్ధముగా నిలువబెట్టుట.

1 జనులందరు యొర్దానును దాటుట తుదముట్టిన తరువాత యెహోవా యెహోషువతో నీలాగు సెలవిచ్చెను – 2 ప్రతి
గోత్రమునకు ఒక్కొక్క మనుష్యుని చొప్పున పన్నిద్దరు మనుష్యులను ఏర్పరచి 3 యాజకుల కాళ్లు నిలిచిన స్థలమున యొర్దాను నడుమ
నుండి పన్నెండు రాళ్లను తీసి వాటిని ఇవతలకు తెచ్చి, మీరు ఈ రాత్రి బసచేయు చోట వాటిని నిలువబెట్టుడని వారి కాజ్ఞాపించుము
4 కావున యెహోషువ ఇశ్రాయేలీయులలో సిద్ధపరచిన పన్నిద్దరు మనుష్యులను, అనగా ప్రతి గోత్రమునకు ఒక్కొక్క మనుష్యుని పిలిపించి
5 వారితో ఇట్లనెను – యొర్దాను నడుమనున్న మీ దేవుడైన యెహోవా మందసము నెదుట దాటిపోయి, ఇశ్రాయేలీయుల గోత్రముల
లెక్కచొప్పున ప్రతివాడును ఒక్కొక్క రాతిని తన భుజము మీద పెట్టుకొని తేవలెను. 6 ఇకమీదట మీ కుమారులు – ఈ రాళ్లెందుకని
అడుగునప్పుడు మీరు – యెహోవా మందసము నెదుట యొర్దాను నీళ్లు ఏకరాశిగా ఆపబడెను. 7 అది యొర్దానును దాటుచుండగా
యొర్దాను నీళ్లు ఆపబడెను గనుక యీ రాళ్లు చిరకాలము వరకు ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థముగా నుండునని వారితో చెప్పవలెను.
అది మీకు ఆనవాలైయుండును, 8 అందుకే దీని చేయవలెను. యెహోషువ ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు చేసిరి. యెహోవా
యెహోషువతో చెప్పినట్లు వారు ఇశ్రాయేలీయుల గోత్రముల లెక్కచొప్పున యొర్దాను నడుమనుండి పన్నెండు రాళ్లను తీసి తాము బస
చేసిన చోటికి తెచ్చి అక్కడ నిలువబెట్టిరి. 9 అప్పుడు యెహోషువ నిబంధన మందసమును మోయు యాజకుల కాళ్లు యొర్దాను
నడుమ నిలిచిన చోట పన్నెండు రాళ్లను నిలువబెట్టించెను. నేటివరకకు అవి అక్కడ నున్నవి.

**Joshua 4 :*Stones taken out of Jordan.*** 4:1 And it came to pass, when all the people were clean passed over
Jordan, that the LORD spake unto Joshua, saying, 4:2 Take you twelve men out of the people, out of every tribe a man, 4:3 And
command ye them, saying, Take you hence out of the midst of Jordan, out of the place where the priests' feet stood firm, twelve
stones, and ye shall carry them over with you, and leave them in the lodging place, where ye shall lodge this night. 4:4 Then
Joshua called the twelve men, whom he had prepared of the children of Israel, out of every tribe a man: 4:5 And Joshua said unto
them, Pass over before the ark of the LORD your God into the midst of Jordan, and take ye up every man of you a stone upon his
shoulder, according unto the number of the tribes of the children of Israel: 4:6 That this may be a sign among you, *that* when your
children ask *their fathers* in time to come, saying, What *mean* ye by these stones? 4:7 Then ye shall answer them, That the waters
of Jordan were cut off before the ark of the covenant of the LORD; when it passed over Jordan, the waters of Jordan were cut off:
and these stones shall be for a memorial unto the children of Israel for ever. 4:8 And the children of Israel did so as Joshua
commanded, and took up twelve stones out of the midst of Jordan, as the LORD spake unto Joshua, according to the number of
the tribes of the children of Israel, and carried them over with them unto the place where they lodged, and laid them down there.
4:9 And Joshua set up twelve stones in the midst of Jordan, in the place where the feet of the priests which bare the ark of the
covenant stood: and they are there unto this day.

## యొర్దానులో నుండి వచ్చి యెరికో తూర్పు ప్రాంతమందలి గిల్గాలుకు

10 ప్రజలతో చెప్పవలెనని యెహోవా యెహోషువకు ఆజ్ఞాపించినదంతయు, అనగా మోషే యెహోషువ ఆజ్ఞాపించినదంతయు,
నెరవేరుకును యాజకులు మందసమును మోయుచు యొర్దాను నడుమ నిలుచుండగా జనులు త్వరపడి దాటిరి. 11 జనులందరు దాటిన
తరువాత వారు చూచుచుండగా యెహోవా మందసము మోయు యాజకులు దాటిరి. 12 మరియు ఇశ్రాయేలీయులు చూచుచుండగా
రూబేనీయులును గాదీయులును మనష్షే అర్ధగోత్రపువారును మోషేవారితో చెప్పినట్లు యుద్ధసన్నద్ధులై దాటిరి. 13 సేనలో ఇంచుమిం
చు నలువది వేలమంది యుద్ధసన్నద్ధులై యుద్ధము చేయుటకు యెహోవా సన్నిధిని యెరికో మైదానములకు దాటివచ్చిరి. 14 ఆ దినమున
యెహోవా ఇశ్రాయేలీయులందరి యెదుట యెహోషువను గొప్ప చేసెను గనుక వారు మోషేను గౌరవపరచినట్లు అతని బ్రదుకు దినవ
ములన్నిటను అతని గౌరవపరచిరి. 15 యెహోవా – సాక్ష్యపు మందసమును మోయు యాజకులకు యొర్దానులో నుండి యివతలికి రండ
ని ఆజ్ఞాపించుమని యెహోషువతో సెలవియ్యగా 16 యెహోషువ యొర్దానులో నుండి యెక్కి రండని ఆ యాజకుల కాజ్ఞాపించెను. 17
యెహోవా నిబంధన మందసమును మోయు యాజకులు యొర్దాను నడుమనుండి యెక్కి వచ్చినప్పుడు 18 ఆ యాజకుల అరకాళ్లు పొ
డినేలను నిలువగానే యొర్దాను నీళ్లు వాటిచోటికి ఎప్పటివలెనే మరలి దాని గట్లన్నిటి మీద పొర్లి పారెను. 19 మొదటి నెల పదియవతేది
ని జనులు యొర్దానులో నుండి యెక్కి వచ్చి యెరికో తూర్పు ప్రాంతమందలి గిల్గాలులో దిగగా

***The people pass through Jordan.*** 4:10 For the priests which bare the ark stood in the midst of Jordan, until every thing
was finished that the LORD commanded Joshua to speak unto the people, according to all that Moses commanded Joshua: and
the people hasted and passed over. 4:11 And it came to pass, when all the people were clean passed over, that the ark of the

LORD passed over, and the priests, in the presence of the people. 4:12 And the children of Reuben, and the children of Gad, and
half the tribe of Manasseh, passed over armed before the children of Israel, as Moses spake unto them: 4:13 About forty thousand
prepared for war passed over before the LORD unto battle, to the plains of Jericho. 4:14 On that day the LORD magnified Joshua
in the sight of all Israel; and they feared him, as they feared Moses, all the days of his life. 4:15 And the LORD spake unto
Joshua, saying, 4:16 Command the priests that bear the ark of the testimony, that they come up out of Jordan. 4:17 Joshua
therefore commanded the priests, saying, Come ye up out of Jordan. 4:18 And it came to pass, when the priests that bare the ark
of the covenant of the LORD were come up out of the midst of Jordan, *and* the soles of the priests' feet were lifted up unto the
dry land, that the waters of Jordan returned unto their place, and flowed over all his banks, as *they did* before. 4:19 And the
people came up out of Jordan on the tenth *day* of the first month, and encamped in Gilgal, in the east border of Jericho.

## జ్ఞాపకార్థచిహ్నముగా పన్నెండు రాళ్ళు

20 వారు యొర్దానులో నుండి తెచ్చిన పన్నెండు రాళ్లను యెహోషువ గిల్గాలులో నిలువబెట్టించి 21 ఇశ్రాయేలీయులతో ఇట్లనెను
– రాబోవు కాలమున మీ సంతతివారు –ఈ రాళ్లెందుకని తమ తండ్రులను అడుగుదురుగదా; 22 అప్పుడు మీరు– ఇశ్రాయేలీయులు
ఆరిన నేలమీద ఈ యొర్దానును దాటిరి. 23 ఎట్లనగా యెహోవా బాహువు బలమైనదని భూనివాసులందరు తెలిసికొనుటకును,
24 మీరు ఎల్లప్పుడును మీ దేవుడైన యెహోవాయందు భయభక్తులు నిలుపుటకును, మేము దాటువరకు మీ దేవుడైన యెహోవా తానే
మా యెదుట ఎఱ్ఱసముద్రమును ఎండచేసినట్లు మీరు దాటువరకు మీ యెదుట యొర్దాను నీళ్లను ఎండచేసెనని చెప్పి యీ సంగతి
వారికి తెలియపరచవలెను.

***The twelve stones placed in Gilgal.*** 4:20 And those twelve stones, which they took out of Jordan, did Joshua pitch in
Gilgal. 4:21 And he spake unto the children of Israel, saying, When your children shall ask their fathers in time to come, saying,
What *mean* these stones? 4:22 Then ye shall let your children know, saying, Israel came over this Jordan on dry land. 4:23 For
the LORD your God dried up the waters of Jordan from before you, until ye were passed over, as the LORD your God did to the
Red sea, which he dried up from before us, until we were gone over: 4:24 That all the people of the earth might know the hand of
the LORD, that it *is* mighty: that ye might fear the LORD your God for ever.